SAGAR BOREWELLS
Ph: 7981075683, 9652246869
Pro. M.Rameshbabu
Mangalagiri

రాజధాని వార్తలు
RAJADHANI VARTALU

Andhra Pradesh State Govt. Employees Mutually Aided Cooperative House Building Society Ltd.
VIJAYAWADA
Available Plots in Sriharipuram & Vijayawada
Call Us-
◆ 9100666208
◆ 0866-2452129

9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):34 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం26,జూలై-ఆదివారం01,ఆగస్ట్ 2021

# ఏపీలో ఆగస్టు16 నుంచి పాఠశాలల పునఃప్రారంభం-సీఎం జగన్

- **విద్యాశాఖలో నాడు-నేడుపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష**

అమరావతి: విద్యాశాఖకు సంబంధించిన నాడు-నేడు కార్యక్రమంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సమీక్ష చేపట్టారు. ఆగస్టు 16 నుంచి పాఠశాలల పునఃప్రారంభం చేయాలని.. అప్పుడే మొదటి విడత నాడు-నేడు పనులను ప్రజలకు అంకితం చేయాలని సీఎం జగన్ నిర్ణయించారు.

**ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ..** "నాడు-నేడు పనుల్లో అవినీతికి తావుండకూడదు. పిల్లల కోసం నాడు-నేడుతో మంచి కార్యక్రమం చేపట్టాం. పాఠశాలల అభివృద్ధిపై గతంలో ఏ ప్రభుత్వం ఆలోచన చేయలేదు. నాడు-నేడు పనులపై చిన్న వివాదం కూడా రాకూడదు" అని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు పునఃప్రారంభించిననాడే రెండో విడత నాడు-నేడు పనులకు శ్రీకారం చుట్టడమే కాక.. నూతన విద్యా విధానం గురించి ప్రభుత్వం సమగ్రంగా వివరిస్తుందని సీఎం జగన్ తెలిపారు.

## సీఎం వైఎస్ జగన్ కీలక ఆదేశాలు..

●ఆగష్టు 16 నుంచి పాఠశాలలు పునః ప్రారంభం
●మొదటి విడత నాడు-నేడు కింద రూపుదిద్దుకున్న స్కూళ్లను ప్రజలకు అంకితం చేయనున్న ముఖ్యమంత్రి
●రెండోవిడత నాడు-నేడుకు అదే రోజు శ్రీకారం
●తెదే రోజు విద్యాకానుక ప్రారంభం
●నూతన విద్యా విధానం విధి, విధానాలపై ఆగష్టు 16నే ప్రకటన
●నూతన విద్యావిధానంపై గత సమావేశాల్లో ఆలోచనలు, వాటిని ఖరారు చేయడంపై చేసిన కసరత్తును సీఎంకు వివరించిన అధికారులు
●నూతన విద్యావిధానాన్ని అనుసరించి స్కూళ్ల వర్గీకరణ ఖరారు

**ఏమైనా మెరుగులు దిద్దాల్సి ఉంటే.. ఈ ప్రక్రియ పూర్తిచేసి ఆగస్టు 16న నూతన విద్యా విధానం విధివిధానాలను వెల్లడించాలన్న సీఎం**
●కొత్త విద్యావిధానంలో పీపీ-1 నుంచి 12వ తరగతి వరకూ ఆరు రకాల స్కూల్స్
●శాటిలైట్ పౌండేషన్ స్కూల్స్ (పీఎ1, పీపీ2)
●ఫౌండేషన్ స్కూల్స్ (పీపీ-1, పీఎ2, 1, 2 తరగతులు)
●ఫౌండేషన్ ప్లస్ స్కూల్స్ (పీఎ1, పీపీ-2, 1, 2, 3, 4, 5 తరగతులు)
●ప్రీ హైస్కూల్స్ (పీపీ-1, పీపీ-2, 1, 2, 3, 4, 5, 6, 7 తరగతులు)
●హైస్కూల్స్ (3 నుంచి 10వ తరగతి వరకూ)

**హైస్కూల్ ప్లస్ ( 3 నుంచి 12వ తరగతి వరకూ) రానున్నాయని తెలిపిన సీఎం.**
●ఫౌండేషన్ స్కూళ్లలో భాగంగా అంగన్ వాడీల నుంచే ఇంగ్లిషు మీడియం ప్రారంభం అవుతుంది
●శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్‌గా అంగన్‌వాడీలు రూపాంతరం చెందుతాయి
●శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్స్‌కు ఫౌండేషన్‌స్కూల్స్ మార్గనిర్దేశకత్వం వహిస్తాయి
●ఇక్కడ కూడా ఎస్‌జీటీ టీచర్లు పర్యవేక్షణచేస్తారు, ఉత్తమ బోధన అందేలా చూస్తారు
●శాటిలైట్ ఫౌండేషన్ స్కూల్ ప్రతి ఆవాసంలో ఉంటుంది.
●కిలోమీటరు లోపలే ఫౌండేషన్ స్కూల్ ఏర్పాటవుతుంది
●మూడు కిలోమీటర్ల పరిధిలో హైస్కూల్ ఉంటుంది
●మూడు కిలోమీటర్ల పరిధి దాటి ఒక్క స్కూలూ ఉండదు
●వీటన్నింటినీ పక్కాగా ఏర్పాటు చేస్తూ నూతన విద్యా విధానాన్ని అమలు చేయబోతున్నాం
●ఉపాధ్యాయులను అత్యంత సమర్థవంతంగా ఉపయోగించుకోవడమే నూతన విధానం ప్రధాన లక్ష్యం
●పిల్లలకు ప్రతి సబ్జెక్టుపై నైపుణ్యం, ఆ సబ్జెక్టులో చక్కటి పరిజ్ఞానం ఉన్న టీచర్లతో బోధన ఉంటుంది
●ప్రస్తుతం 5 తరగతి వరకు ప్రతి టీచర్ 18 రకాల సబ్జెక్టులు బోధిస్తున్నారు
●ఇంటర్ తర్వాత డిప్లమో ఇన్ ఎడ్యుకేషన్ చేసి సెకండరీ గ్రేడ్ టీచర్లుగా పనిచేస్తున్నారు
●కొన్ని చోట్ల సుమారు 200 మంది విద్యార్థులకు ఒకే ఉపాధ్యాయుడు, మరికొన్ని చోట్ల నలుగురికి ఒకే టీచర్ బోధిస్తున్న పరిస్థితి ఉంది
●నూతన విద్యా విధానంలో ఈ రకమైన పరిస్థితుల్లో మార్పు తెస్తున్నాం
●5వ తరగతి వరకు 18 సబ్జెక్టులును బీఈడీ, పీజీ చేసిన ఉపాధ్యాయులతో సబ్జెక్టుల వారీగా పిల్లలకు బోధన అందించబోతున్నాం
●తద్వారా పిల్లలకు ఫోకస్డ్ ట్రైనింగ్ వస్తుంది
●విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి శాస్త్రీయంగా ఉండేలా రూపొందిస్తున్నాం



●ప్రతి సబ్జెక్టుకు ఒక టీచర్ రాబోతున్నారు

**ఎందుకు ఈ విధానానికి పోతున్నామనే దానిపై మరింత జాగ్రత్తగా అందరికీ అర్థమయ్యేలా చెప్పాలని అధికారులకు సీఎం జగన్ నిర్దేశం**
●పౌండేషన్ స్కూల్స్, నూతన విద్యా విధానంపై ఉపాధ్యాయ సంఘాలతో సమావేశాలు జరిగాయా ? లేదా ? అని అధికారులను ప్రశ్నించిన సీఎం
●ఇప్పటికే వివిధ సంఘాల ప్రతినిధులతో విస్తృతంగా చర్చించామన్న అధికారులు
●ఇందులో ఎటువంటి సందేహాలకు తావుండరాదు
●తల్లిదండ్రులకు కూడా ఈ విషయం స్పష్టంగా అర్థం కావాలి
●నూతన విద్యా విధానం వల్ల కలిగే ప్రయోజనాలు కూడా వారికి తెలియాలి

**ఆ మేరకు విస్తృతంగా అవగాహన కలిగించాలి : సీఎం ఆదేశం**

●నాడు- నేడు, నూతన విద్యావిధానంకోసం మనం సుమారు రూ.16వేల కోట్లు ఖర్చుచేస్తున్నాం
●దీని ద్వారా సాధించబోయే లక్ష్యాలను స్పష్టంగా చెప్పాలి
●ఈ రకమైన మార్పులు తీసుకురావడం ద్వారా విద్యావ్యవస్థ పునరుజ్జీవనానికి ఏం చేయబోతున్నామో చెప్పాలి
●మరోవైపు ఉపాధ్యాయులకు కూడా దీనిపై సమగ్ర అవగాహన కలిగించాలి
●నూతన విద్యా విధానంలో ఏరకంగా ఉద్యోగ తృప్తి ఉంటుందో వివరించాలి

●అంగన్‌వాడీలకు మరింత ప్రోత్సాహం కలిగించేందుకు వారికి ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేస్తున్నాం
●ప్రతి తరగతికి ఒక టీచర్ ఉండేలా హేతుబద్ధీకరణ
●జాతీయ ప్రమాణాలను అనుసరించి విద్యావ్యవస్థ
●ఏ స్కూలునూ మూసేయం, ఎవ్వరినీ తొలగించం

●మొదటి విడత నాడు-నేడులో అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలి

**●అధికారులతో సీఎం వైఎస్ జగన్ స్పష్టీకరణ**
●పిల్లల భవిష్యత్తుకోసం, సమాజ శ్రేయస్సు కోసం ఇంత ఖర్చు పెడుతున్నాం
●ఎక్కడా అవినీతికి, వివక్షతకు తావుండరాదు
●ఇలాంటి ఆలోచన గతంలో ఏ ప్రభుత్వమూ చేయలేదు
●పిల్లల చదువుల కోసం ఇంత ఖర్చు చేసిన ప్రభుత్వమూ గతంలో లేదు
●పారదర్శకతతో పనులు ముందుకు సాగాలి
●అవినీతి ఏ స్థాయిలో ఉన్నా సహించేది లేదు
**●అధికారులకు స్పష్టం చేసిన సీఎం**

**నూతన విద్యా విధానం, నాడు నేడు తొలిదశ పనులు పై సీఎంకు వివరాలందించిన అధికారులు**

●తొలిదశలో నాడు-నేడు చేపట్టిన స్కూల్స్‌లో పనులు దాదాపు పూర్తయ్యాయన్న అధికారులు
●అమ్మఒడి, నాడు-నేడు, విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, ఇంగ్లిషు మీడియం వంటి సంస్కరణలు విద్యా వ్యవస్థలో మంచి ఫలితాలు అందించబోతున్నాయన్న అధికారులు
●స్కూల్స్ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో పాఠ్యపుస్తకాలు, డిక్షనరీ, జగనన్న విద్యా కానుక పంపిణీపై సమగ్ర వివరాలు అందించిన అధికారులు

**ఆగష్టు 16 నాటికి అంతా సన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించిన సీఎం**
●వరుసగా రెండేళ్లు పరీక్షలు నిర్వహించకుండానే టెన్త్ విద్యార్థులను పాస్‌చేశామన్న అధికారులు
●కొన్ని రిక్రూట్‌మెంట్లలో మార్కులను పరిగణలోకి తీసుకుంటున్నారని, దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్న అంశాన్ని ప్రస్తావించిన అధికారులు
●దీన్ని పరిగణలోకి తీసుకుని 2020 టెన్త్ విద్యార్థులకూ కూడా మార్కులు ఇవ్వాలని నిర్ణయం
●అంతర్గత పరీక్షల ఆధారంగా మార్కులు ఇవ్వనున్నట్టు తెలిపిన అధికారులు
●అలాగే 2021 టెన్త్ విద్యార్థులకూ మార్కులు ఇవ్వనున్నట్టు తెలిపిన అధికారులు
●స్లిప్‌టెస్టుల్లో మార్కులు ఆధారంగా 70శాతం మార్కులు, ఫార్మెటివ్ అసెస్‌మెంట్ ఆధారంగా మిగిలిన 30శాతం మార్కులు ఇస్తామన్న అధికారులు
●మొత్తం మార్కులు ఆధారంగా గ్రేడ్లు ఇస్తామని వెల్లడి

సమీక్షలో విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి తానేటి వనిత, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ ఎస్ రావత్, ఆర్థికశాఖ కార్యదర్శి సత్యనారాయణ, మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ కృతిక శుక్లా, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ వాడ్రేవు చినవీరభద్రుడు, సర్వశిక్షాఅభయాన్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెట్రి సెల్వి, పాఠశాల విద్యాశాఖ సలహాదారు ఎ మురళీ ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

Scan to connect and discover more
Scan to connect to Rajadhani Vartlu FB Page

# సెమినార్ - విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణం

- **ఈ నెల 24న ఎస్ఆర్ఎం 11వ విశిష్ట ప్రసంగం -ముఖ్య అతిథి డాక్టర్ కస్తూరి రంగన్**

**రాజధాని వార్తలు, అమరావతి:** ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ తన 11వ అతిథి ప్రసంగాల ప్రత్యేక కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు '21వ శతాబ్దంలో విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణం' అన్న అంశంపై దృశ్యమాధ్యమ పద్ధతిలో ప్రత్యేక సెమినార్ ను నిర్వహించనుంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ - 2020 ఛైర్మన్ పద్మవిభూషణ్ డాక్టర్ కస్తూరి రంగన్ ప్రత్యేక అతిథిగా ప్రసంగించనున్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి కీలక ఉపన్యాసం చేయనున్నారు.

ఈ ఏడాది కాలంలో ఇప్పటికే పది విశిష్ట ప్రసంగాల సెమినార్లను నిర్వహించిన ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న శాస్త్రవేత్తలు, నిపుణుల విలువైన ప్రసంగాలను పరిశోధనా రంగ నిపుణులకు పరిచయం చేసింది. నెలకోసారి నిర్వహించే ఈ కార్యక్రమానికి దేశీయంగా ఎంతో ఆదరణ లభించింది. శాస్త్ర సాంకేతిక రంగాలపై అవగాహన, భవిష్యత్ ప్రణాళికల వంటి ప్రయోజనకర ప్రసంగాల పరిచయం పరిశోధనా రంగ విద్యార్థులకు ఎంతగానో ఉపయుక్తంగా మారింది. ఈ నేపథ్యంలో ఈ తరహా కార్యక్రమాలను మరింత విస్తృత పరిచేందుకు ప్రయత్నిస్తున్నామని యూనివర్సిటీ ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఓ నారాయణరావు పేర్కొన్నారు.





**5 వేల మందికి పైగా పాల్గొనే అవకాశం...**

కాగా 24న జరిగే 11వ యూడీఎల్ కార్యక్రమంలో దృశ్యమాధ్యమ పద్ధతిలో 5 వేల మందికి పైగా పాల్గొనే అవకాశముందని నారాయణరావు తెలిపారు. ఇప్పటికే దేశంలోని అన్ని యూనివర్సిటీలు, ఐఐటీలు, రక్షణ రంగ, పరిశోధనా రంగ సంస్థల్లో పనిచేసే శాస్త్ర సాంకేతిర రంగ నిపుణులు, ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆహ్వానాలు పంపామని నారాయణరావు పేర్కొన్నారు.



రాజధాని వార్తలు, హైదరాబాద్: ఇటీవల నిరుద్యోగుల కోసం నిరాహారదీక్ష లో భాగంగా ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం పెనుబల్లి మండలం గంగాదేవిపాడు గ్రామంలో వైఎస్ షర్మిలమ్మ నిరాహార దీక్షకు పెద్దఎత్తున్న సంఘీభావం తెలుపుతున్న ప్రజలు...








**ఏపీ పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ సలహాదారునిగా బి. రాజేశ్వర రావు నియామకం**

# రాజధాని వార్తలు

కలం

## కట్నకానుకలే ముందు తరువాతే ఇంకేదయినా...

ఆంధ్రప్రదేశ్‌లో ఆడపిల్ల వివాహమంటే ఎంత కష్టమో తల్లి దండ్రులను అడిగితె తెలుస్తుంది. మొట్ట మొదటి సమస్య వరకట్నం. అంటే వివాహ సమయంలో వరునికి ఇచ్చే కట్న, కానుకలు (అనేక వ్యవసాయ, వాణిజ్య భూములు, బంగారం, కార్లు మొదలైనవి...) నిస్సిగ్గుగా వరుని తల్లి దండ్రులు పెళ్లి సమయంలో ఆశిస్తున్నారు. విద్య, ఉద్యోగ రంగాలలో సరి జోడి అయినప్పటికీ, సంపాదనలో సమానమైనప్పటికీ వరునికి ఇచ్చుకోవలసిందే. ఈ ధోరణి తప్పుగా భావిస్తున్నప్పటికీ కట్న కానుకలు లేకుండా పెళ్ళికి వరుని తల్లి దండ్రులు ఒప్పుకోవటం లేదు. ఆగర్భ శ్రీమంతులు ఇవ్వగలరేమో గని, సాధారణ కుటుంబాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొని ఉంది. పోనీ ఆడపిల్లకు తన కుటుంబం నుండి వచ్చే వాటాను పెళ్ళిలో కనుక గా ఇస్తున్నప్పటికీ వరుని కుటుంబాలు ఇంకా ఎక్కువగా ఏదేదో ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ పరిస్థితి అన్ని కుల మతాలలో ఉంది.

చదువుకున్న కుటుంబాలలో ఇది ఇంకాస్త ఎక్కువే. మొదటేమో అమ్మాయి బావుంటే చాలు, చదువుకుని ఉంటె చాలని, మంచి కుటుంబమైతే చాలని ఆ తరువాత తమ ముసుగును తొలగించి బంధువుల ద్వారానో లేదా మధ్యవర్తి ద్వారానో లేదా పెళ్లిళ్ల పేరయ్య ద్వారానో తమకు కట్న కానుకల కింద ఫలానా డబ్బు కావాలని చెప్పిస్తారు. ఇక మరికొందరేమో తమకు ఖచితంగా ఫలానా కట్నకానుకలు కావాలని నిస్సిగ్గుగా మొందుగానే చెప్తున్నారు.

ఇక మ్యారేజి ఏజెంట్లు ఎంతో మంది మంచి సంబంధాలు తమ దగ్గర ఉన్నాయని ఫీజులు తీసుకుని, కట్నకానుకలు గా పెళ్ళిలో వరునికి ఏమి ఇస్తారో చెప్పమని ముందుగానే తెలుసుకుంటారు. ఆతరువాత ఫలానా వాళ్ళు అంత కట్నకానుకలు ఇస్తారని వరుని కుటుంబాలకు తెలిపి వారి దగ్గర ఫీజులు గుంజుతారు. ఈ తంతులో వరుని, వధువు తల్లి దండ్రులు మ్యారేజి ఏజెంట్ల మాయ మాటల్లో పడి మోసపోతున్నారు. మ్యారేజి ఏజెంట్ల ను అడ్డుపెట్టుకుని కట్న కానుకలు ఎక్కువగా రాబట్టాలని వరుని కుటుంబాలు ప్రయత్నిస్తుంటాయి. గమనించాల్సిందేమంటే మన దేశంలో వరకట్నం నిషేధించబడింది. అయినా కట్నకానుకలి వ్వటమనే వరకట్న ఆచారం కొనసాగుతూనే ఉంది. పేదలకు ఇదొక శాపంగా మారింది.

ఇటీవల కేరళ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి వరకట్నాన్ని చెక్ పెట్టేందుకులు జిల్లాకొక అధికారిని నియమించింది. అక్కడి విద్యార్థులు కూడా అడ్మిషన్ల సమయంలో వరకట్నం తీసుకోమని అఫిడవిట్ ఇవ్వాలనే ప్రక్రికు తెరలేపింది. ఇది సమాజానికి ఒక మంచి పరిణామమే. ఇంకా మరిన్ని సంస్కరణలు వరకట్నాన్ని రూపుమాపేందుకు రావలసి ఉంది.

ఆంధ్రాలో కూడా ఆ దిశగా ముందడుగు వేయవలసి ఉంది. పౌర సమాజం వరకట్నం పై ఒకింత ఆలోచించాలి. ముఖ్యంగా పురుషులే ఆధిక్యమనే ధోరణి నుండి బయటపడి , కట్నకానుకలు తీసుకోవటమంటే పురుషులు అమ్ముడుపోవటమే నని గుర్తించాలి. కుటుంబాలు తమ పిల్లకు విద్య, బుద్ధులు నేర్పించి వరకట్న దురాచారాన్ని తరిమికొట్టాలి. ముఖ్యంగా ఈ కోవిడ్ కాలంలో ప్రాణం విలువ గుర్తెరిగి సాటి మనుషులను గౌరవించి వరకట్నం డిమాండు చేయకుండా తమ కుమారులకు పెళ్లిళ్లు చేస్తే సమాజం పురోగతిలో తాము కూడా ఒకరిగా నిలిచినట్లే.

If you news to be published send us to our whatsapp at 9440662699, your identity will be maintained.

- Rajadhani Vartalu

# సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు...

- అట్టడుగు వారికీ ఫలాలు: సజ్జల రామకృష్ణారెడ్డి
- ఇదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం
- ఈ ఆశయసాధనలో మేధావులు భాగస్వాములవ్వాలి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల పిలుపు
- ప్రజల్లో చైతన్యం పెంచి ప్రతిపక్షం కుట్రలను తిప్పికొట్టాలి
- ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజలకు సృజనాత్మకంగా వివరించాలి: మేధావులు



**రాజధాని వార్తలు, అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులమతాలు, పార్టీలకతీతంగా పేదరిక నిర్మూలనకు సీఎం వైఎస్ జగన్ నడుం బిగించారని ప్రభుత్వ సలహాదారు (ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఇందుకోసం అనేక సంస్కరణలు చేపట్టారన్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలు, పథకాల ద్వారా పూర్తి స్థాయి అభివృద్ధికి సీఎం శ్రీకారం చుట్టారని చెప్పారు. ఈ అభివృద్ధి ఫలాలు అట్టడుగు స్థాయిలో ఆఖరి వ్యక్తికి కూడా అందాలన్నదే సీఎం ఆశయమని వివరించారు.

ఈ ఆశయసాధనలో మేధావులు కూడా భాగస్వాములై.. తమ వంతు చేయూత అందించాలని కోరారు. అలాగని జగన్ పాలనకు జై కొట్టాలని మిమ్మల్ని కోరడం లేదన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాత్రమే కోరుతున్నామని సజ్జల స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి--మేధావుల ఫోరం ఆధ్వర్యంలో గురువారం గుంటూరు జిల్లా తాడేపల్లిలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. రాష్ట్రంలో మూడు ప్రాంతాలకు చెందిన అన్ని రంగాల మేధావులు దీనికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల ఇంకా ఏమన్నారంటే..

### ప్రతి ఒక్కరూ వారి కాళ్లపై వారు నిలబడేలా..

నూతన సమాజ స్థాపన దిశగా సరికొత్త ఒరవడితో సీఎం జగన్ ముందుకు సాగుతున్నారు. ప్రతి ఒక్కరూ ఎవరి కాళ్లపై వారు నిలబడేలా ప్రత్యేక పథకాలకు రూపకల్పన చేస్తున్నారు. వీటిని వాడుకుని ఎదగాలనే కాంక్ష ప్రజల్లో కూడా పూర్తి స్థాయిలో ఉండాలి. జగన్ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే చరిత్రలో ఎక్కడా లేని విధంగా లక్షా 30 వేల రెగ్యులర్ ఉద్యోగాలిచ్చి జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించారు. అయితే బాధ్యత లేని ప్రతిపక్షం సీఎం ఇంటిని ముట్టడించాలంటూ యువతను రెచ్చగొడుతోంది. మీడియా అండదండలతో ప్రతిదాన్నీ రాజకీయం చేసి ప్రభుత్వాన్ని దెబ్బతీయాలన్న ఏకైక మైండ్‌గేమ్‌తో ముందుకు సాగుతోంది. సహేతుక విమర్శలను స్వీకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దుర్బుద్ధితో చేసే కువిమర్శలను తిప్పికొట్టేందుకు మేధావులు సిద్ధంగా ఉండాలి.

### సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు..

ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ పి.విజయప్రకాష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాలన సంక్షేమం నుంచి అభివృద్ధి వరకు జరుగుతోందని తెలిపారు. ఇది ప్రజలకు అర్థమయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. రాయలసీమ మేధావుల ఫోరం కన్వీనర్ ఎం.పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న మేలును సృజనాత్మకంగా ప్రజలకు వివరించాలన్నారు. ప్రజల్లో చైతన్యం పెంచి ప్రతిపక్షం కుట్రలను తిప్పికొట్టాలని సూచించారు.

ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తున్న మేలును వివరించడానికి నియోజకవర్గాలవారీగా సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. ఏపీ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ మెంబర్ సెక్రటరీ అండ్ సీఈవో డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, జనచైతన్యవేదిక అధ్యక్షుడు లక్ష్మణరెడ్డి, ఆర్టీఐ మాజీ కమిషనర్ పి.విజయబాబు, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు ప్రొఫెసర్ జ్ఞానమణి, ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగేశ్వరరావు, మాజీ ఐఏఎస్ అధికారి శామ్యూల్ ఆనంద్ పాల్గొన్నారు.

# రెండు వారాల్లో కాళీ చేయాలి

- అమరారెడ్డి కాలనీ నిర్వాసితులకు హైకోర్టు ఆదేశాలు

**రాజధాని వార్తలు, తాడేపల్లి:** అమరా రెడ్డి కాలనీలో ఇరిగేషన్ భూములు ఆక్రమించుకుని నివాసం ఉంటున్నవారు ప్రత్యామ్నాయం చూపినప్పటికీ కాల్ చేయకుండా కోర్టును ఆశ్రయించారు పరిశీలించిన గౌరవ హైకోర్టు న్యాయస్థానం ఇరిగేషన్ భూములు నివాసం ఉన్నటువంటి వారు రెండు వారాల్లో ఖాళీ చేసి అధికారులకు సహకరించాలని న్యాయస్థానం సూచించింది



## రాజశ్యామల ఆలయానికి వెండి మెట్లు

**రాజధాని వార్తలు, విశాఖ:** విశాఖ శ్రీ శారదాపీఠం అధిష్టాన దేవత శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారికి ఓ భక్తుడు మొక్కు తీర్చుకున్నాడు. ఇటీవల 28 కిలోల వెండితో మెట్లు చేయించి ఆలయానికి అందించాడు. వీటిని ఆలయ మెట్లకు తొడిగారు. హైదరాబాద్ కు చెందిన జి. సురేష్ కుమార్ రెడ్డి అనే వ్యాపారవేత్త వెండి మెట్లను అందించారు. వ్యాపారంలో లాభాలు వస్తే రాజశ్యామల అమ్మవారి ఆలయానికి వెండి మెట్లు బహూకరిస్తానని గతంలో మొక్కుకున్నారు. వ్యాపారం లాభించడంతో జి. సురేష్ కుమార్ రెడ్డి తన మొక్కును తీర్చుకున్నారు. మొత్తం 28.045 కిలోల వెండితో మూడు మెట్లను ఆయన తయారు చేయించారు. సురేష్ కుమార్ రెడ్డి కుటుంబానికి రాజశ్యామల అమ్మవారి అనుగ్రహం పరిపూర్ణంగా ఉండాలని విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు ఆకాంక్షించారు.

'S' Rice Traders # 9849741984, Vijayawada

# లబ్ధిదారులకు పంపిణీ ఎప్పుడు ?

- గత ప్రభుత్వం ఏపీ సి ఆర్ డి ఎ టిడ్కో నిర్మించినటువంటి గృహ సముదాయాలు వెంటనే లబ్ధిదారులకు పంపిణీ చేయాలి

రాజధాని వార్తలు, తాడేపల్లి: అమరావతిలో ఉన్న పేదలకు నిర్మించిన అపార్ట్మెంట్స్ 8.ప్రాంతాలలో 45. ఎకరాల్లో 5024.ఐదు వేల ఇరవై నాలుగు ప్లాట్స్ ఆల్రెడీ నిర్మించిన అపార్ట్మెంట్లు 90%శాతం పూర్తయి సిద్ధంగా ఉన్నాయి అమరావతిలో 2000 అపార్ట్మెంట్లు ఇంకా పూర్తి కావాల్సి ఉంది

రాష్ట్ర వ్యాప్తంగా 1.లక్షకు పైగా ఇళ్లు నిర్మించి ఉన్నాయి మరి ఎందుకు ఈ ప్రభుత్వం పేదలకు దళితులకు పంపిణీ చేయడం లేదు ఎందుకు పేదలంటే అశ్రద్ధ చేస్తుంది పూర్తి అయ్యి రెండు సంవత్సరాలే అయినా పక్కా ఇళ్లు ఎందుకు ఇవ్వటం లేదు పేదల ఇల్లు కూర్చునే గాని ఇవ్వటం ఈ ప్రభుత్వానికి ఇష్టం లేదా,? అయితే రండి మన ఇల్లు మన స్వాధీనం చేసుకుదాం మన ఇల్లు మనం గృహప్రవేశం చేద్దాం ఎందుకు ఇవ్వడం లేదు ఈ ప్రభుత్వం అని రోడ్డుపైకి వచ్చి నిలదీసి అడుగుదాం.

జై భీమ్ జై అమరావతి, దళిత పసుపు సైన్యం

## సర్వర్ల సమస్య పరిష్కారమైంది- సబ్ రిజిస్ట్రార్ రాధా కృష్ణ

మంగళగిరి:సర్వర్ల సమస్యతో రాష్ట్ర వ్యాప్తంగా రిజిస్ట్రేషన్లు ఆలస్యంగా జరుగుతున్నాయి.ఇందులో భాగంగా మంగళగిరి లోనూ సమస్య ఉత్పన్నమైంది.సర్వర్ ను హైదరాబాద్ నుండి మంగళగిరి ఆటోనగర్ కు మార్పు చేసే ప్రక్రియ పూర్తయింది.ఈ నేపథ్యంలో మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్లు యధావిధిగా వేగంగా జరుగుతున్నాయని అన్నారు.

Reachout to 2 Lakh readers via Rajadhani Vartalu

Call us : 9440662699

## శివశ్రీ, కొసరాజు శైలజ, సుబ్బలక్ష్మి లకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ నాయకులు



రాజధాని వార్తలు, తాడేపల్లి: ఇటీవల అమరారెడ్డి కాలనీ వాసి వాలంటీర్ గా రాజీనామా చేసిన శివశ్రీని, కొసరాజు శైలజ, సుబ్బలక్ష్మి లను ఆమెకు మద్దతుగా టీడీపీ , అఖిలపక్షం నాయకులు. దాడి చేసిన వైసీపీ కార్యకర్తలను వదిలిపెట్టి, ఆ కాలనీ వాసులకు మద్దతుగా నిలబడిన శివశ్రీ ని, కొసరాజు శైలజ, సుబ్బలక్ష్మి నీ ఎందుకు పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారని ప్రశ్నించారు. అనంతరం కలెక్టర్ వివేక్ యాదవ్ ను కలిసిన అఖిలపక్ష నాయకులు .అమరారెడ్డి కాలనీ వాసులకు న్యాయం చేయాలంటూ మూడు డిమాండ్లతో సూచన చేసారు. అదే విధంగా తెలుగు మహిళా విభాగం తాడేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన నిర్వహించడం జరిగినది.

ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ.. అమరారెడ్డి నగర్ వాసులను జగన్ నివాస భద్రత పేరుతో అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తున్నారు, ఆ కాలనీ లో 325 కుటుంబాలు ఉంటే 270 మందికి మాత్రమే స్థలాలు కేటాయించారు

మేము ప్రధానంగా మూడు డిమాండ్ లను కలెక్టర్ గారి దృష్టిలో పెట్టడం జరిగినది.

**మొదటిది 325 మందికి ఇళ్ళ స్థలాలు కేటాయించాలి, ఎవరికైతే ఇంకా కేటాయించలేదో వారికి కూడా వెంటనే స్థలము కేటాయించాలి.**

**రెండవది, ఈ కాలనీ లో వారు పిల్లల చదువు దృష్ట్యా, అద్దె ఇల్లు సమస్యల దృష్టిలో ఉంచుకుని వారు ఖాళీ చేయడానికి 4నెలల సమయం ఇవ్వాలి**

**మూడవది ఇక్కడ ఇళ్ళ వాల్యూ కట్టడంలో కూడా తక్కువ అంచనా కట్టారు కాబట్టి వారికి సరైన న్యాయం చేయాలి... అని కలెక్టర్ గారి ముందు ఉంచిన డిమాండ్లను తెలియజేసారు**

అలాగే రౌడీలను పోగుచేసి మహిళలని కూడా చూడకుండా దాడులకు పాల్పడుతున్నవారిని వెంటనే అరెస్ట్ చేయాలని, శివశ్రీ ఇచ్చిన కంప్లెయింట్ ను పరిగణలోకి తీసుకుని నిందితులని అరెస్ట్ చెయ్యాలని డిమాండ్ చేశారు. తాడేపల్లి పోలీస్ స్టేషన్ వద్ద అక్రమంగా అరెస్ట్ కాబడిన ఆడవారికి మద్దతుగా అక్కడ కి వచ్చిన వారిలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గంజి చిరంజీవి,గుంటూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరరావు,గుంటూరు పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చావలి ఉల్లయ్య,తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు జంగాల సాంబశివరావు,గుంటూరు పార్లమెంట్ తెలుగుమహిళా అధ్యక్షురాలు జయలక్ష్మి, మంగళగిరి నియోజకవర్గం తెలుగుమహిళా అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, నియోజకవర్గ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్, మంగళగిరి మండల తెలుగుమహిళా అధ్యక్షురాలు పాలేటి కృష్ణవేణి,తాడేపల్లి టి యన్ యస్ యఫ్అధ్యక్షులు కంభం సాయచంద్,టీడీపీ నాయకులు ఒలేటి రాము,బాలశౌరి,అడపా నరేష్,వల్లభనేని వెంకటరావు, అంజిరెడ్డి, అద్దంకి మురళీ,సూరగాని కిరణ్,మహిళా నాయకులు యలమంచిలి పద్మజ,బొర్రా కృష్ణ వందన,పుష్పలత,కృష్ణవేణి, అన్నెం కుసుమ,దివ్వెల కనక దుర్గా, కల్యాణి, ఊర్మిళ తదితరులు వున్నారు.

COVID-19 HELPLINE : 104

## మద్యనిషేధం పై ప్రభుత్వం ఇచ్చిన హామీని గాలికొదిలేసిన రాష్ట్ర ప్రభుత్వం

రాజధాని వార్తలు విశాఖ:



మద్యంపై గరిష్ట ఆదాయాన్ని పొందాలి అనేటటువంటి దృక్పథంతో రాష్ట్రంలో అనేక స్థలాలలో మద్యం షాపులను ప్రభుత్వం ప్రభుత్వం తెరవడాన్ని భారతీయ జనతా పార్టీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాశాపు వి వి వి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో చేసిన వాగ్దానాన్ని అమలు పరచకుండా ఇప్పుడు కొత్తగా మద్యం షాపులను రాష్ట్రం మొత్తం మీద తెరవడం వల్ల రాష్ట్ర ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం కలుగుతుందని అన్నారు.

కరోనా వల్ల ప్రజలందరూ పనులు లేక ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్న సమయంలో ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా విచారించదగ్గ అంశమని తెలిపారు.

ప్రభుత్వం ఒక చేతితో నవరత్నాలు అని గొప్ప కోసం అప్పులు చేసి ప్రజలందరికీ డబ్బులు పంచుతూ, మరొక చేతితో ఆ పంచిన డబ్బులు అన్నిటిని కూడా ఈ విధంగా వెనక్కి తీసుకోవడం ఏమాత్రం కూడా ప్రజలు హర్షించరు అని ఆయన తెలిపారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రజలందరూ ఈ చేతకాని రాష్ట్ర ప్రభుత్వం చేసేటటువంటి పనులన్నింటినీ కూడా దృష్టిలో పెట్టుకొని రాబోయే ఎలక్షన్ లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి తగు రీతిలో బుద్ధి చెప్పాలని ఆయన తెలిపారు.

డాక్టర్ కాసపు వివివి సత్యనారాయణ , అడ్వకేట్ , మెంబెర్ , డిపార్ట్మెంట్ అఫ్ పాలసీ రీసెర్చ్ , ఏపీ బీజేపీ




యువ దర్శకుడు ఫిరోజ్ ఆధ్వర్యంలో త్వరలో మీముందుకు రానున్న లఘు చిత్రం " ఇల్మ్ "

srmap.edu.in
admissions@srmap.edu.in
Toll Free-1800-599-2233

# విద్య వ్యాపారం పర్యాటకం సాంస్కృతికం

vitap.ac.in
admission@vitap.ac.in
info@vitap.ac.in
0863 2370444,
040-29559555

## ఏపీ ఎస్ఆర్ఎంతో – హెచ్బీఎస్ ఆన్లైన్ భాగస్వామ్యం

◆ఏపీ ఎస్ఆర్ఎంతో – హెచ్బీఎస్ ఆన్లైన్ భాగస్వామ్యం

◆ ప్రత్యేక ఆన్లైన్ కోర్సుల నిర్వహణకు పరస్పర సహకారం

◆రెగ్యులర్ ప్రోగ్రామ్లతో పాటు మూడు ప్రత్యేక కోర్సులు

**రాజధాని వార్తలు, అమరావతి:** అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నూతన అభ్యసన కోర్సులకు ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ద్వారాలు తెరిచింది. అంతర్జాతీయంగా పేరున్న విద్యాసంస్థల సహకారంతో విద్యార్థులు, అధ్యాపకులకు కొత్త అవకాశాలను అందుబాటులోకి తెస్తోంది. విశ్వ వ్యాప్తంగా విద్యార్థులకు ప్రత్యేక గుర్తింపు లభించేలా వారిలోని నైపుణ్యాలను పెంచేందుకు సరికొత్త బాటలు వేస్తోంది. ఇందులో భాగంగా ప్రఖ్యాత హార్వర్డ్ బిజినెస్ స్కూల్ ఆన్లైన్ భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకుంది. ఎంటర్ ప్రెన్యూర్ షిప్ అండ్ మేనేజ్ మెంట్ స్టడీస్: కోర్సుల్లో అడ్మిషన్లు పొందిన విద్యార్థులకు అదనంగా కొత్త సర్టిఫికేషన్ కోర్సులను అందుబాటులోకి తెచ్చింది.

ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న రెగ్యులర్ కోర్సులు బీబీఏ, ఎంబీఏ జనరల్, ఎంబీఏ బిజినెస్ అనలిటిక్స్, ఎంబీఏ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ లతో పాటు ఇకపై బిజినెస్: ఎనలిటిక్స్, ఎకనామిక్స్ ఫర్ మేనేజర్స్, ఫైనాన్షియల్ అకౌంటింగ్ ప్రోగ్రామ్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు హార్వర్డ్ బిజినెస్ స్కూల్ సమగ్ర ఆన్లైన్ సహకారం అందించేందుకు అంగీకారం తెలిపింది.

హెచ్బీఎస్ ఆన్లైన్ కోర్సులన్నీ పారిశ్రామిక రంగ నిపుణులు, అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠాలు బోధించే ఫ్యాకల్టీలతో నడుస్తాయని ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యార్థుల్లో క్రమశిక్షణ, విద్యాసంబంధ నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ కోర్సులు దోహదపడతాయనీ, పారిశ్రామిక రంగ నిపుణులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు ఎస్ఆర్ఎం వర్సిటీ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

విద్యార్థుల వ్యక్తిగత ఎదుగుదల, విజయాలపై యూనివర్సిటీ దృష్టి, సారించిందనీ, హెచ్ఐబీఎస్ ఏర్పర్చుకున్న ఆన్లైన్ భాగస్వామ్యం వల్ల ఇది సులభతరంగా మారుతుందని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వీఎస్ రావు అభిప్రాయపడ్డారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ ఆన్లైన్ కోర్సుల గురించి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ అండ్ మేనేజ్మెంట్ సర్వీసెస్ ప్రొఫెసర్ ఏవీఎస్ కామేశ్ మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యం, విశిష్టమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసేందుకు ఈ భాగస్వామ్యం దోహదపడుతుందన్నారు.

## వీఐటీ-ఏపి స్కూల్ ఆఫ్ లా- వర్దిక్ట్-ఐపీ మధ్య అవగాహన ఒప్పందం



● వీఐటీ-ఏపి స్కూల్ ఆఫ్ లా వీఐటీ-ఏపి విశ్వవిద్యాలయం - వర్దిక్ట్-ఐపీ మధ్య మెమోరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ (సంతకం కార్యక్రమం జూలై22, 2021 న వర్చ్యువల్ విధానంలో జరిగింది.

**రాజధాని వార్తలు, అమరావతి:** వీఐటీ-ఏపివిశ్వవిద్యాలయంవైస్-ఛాన్సలర్డాక్టర్ఎస్. వి.కోటారెడ్డి ఈ అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన తరువాత మాట్లాడుతూ మేధోసంపత్తి, న్యాయ, నూతనసాంకేతిక విజ్ఞానాలలో క్లినికల్,రీసెర్చ్ క్లినికల్ అప్లికేషన్స్ ను ప్రోత్సహించడానికి సెంటర్స్ఆఫ్ఎక్సలెన్స్ కేంద్రం ఏర్పాటుకు విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందని అన్నారు .

సెంటర్స్ఆఫ్ఎక్సలెన్స్కేంద్రంద్వారా సమాజానికి తగిన పరిష్కారాలను అందించడానికి మరియు ప్రజలకు చట్టపరమైన సాధికారతకల్పించడానికి ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. వర్దిక్ట్-ఐపి తో విద్యా సంబంధమైన సహకారం విద్యార్థులను పరిశ్రమలకు తగ్గట్టు సన్నద్ధంచేయడానికి మరియు మేధోసంపత్తి చట్టం యొక్క రంగాలలో రాణించటానికి సహాయపడుతుందని, ఇందులోకాపీహక్కులు, వాణిజ్యగుర్తులు, పేటెంట్లు ,భౌగోళిక సూచిక ఫైలింగ్సఉంటాయని తెలియచేసారు. ఇది పరిశోధన సహకారాలు, విద్యార్థులకు మార్గదర్శకత్వం (ఐపిమూట్కోర్టు పోటీలకు సిద్ధంకావడానికి విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం), నాలెడ్జ్పార్టనర్షిప్, ఇంటర్న్షిప్ (వర్చువల్మరియుభౌతికంగా ), అతిథి ఉపన్యాసాలు, వర్క్షాప్లు, సింపోజియంలు, సెమినార్లు మరియు ఐపి అవగాహన కార్యక్రమాలను నిర్వహించేందుకు సహకారం అందిస్తుందని తెలియచేసారు.

అవగాహన ఒప్పందంపై సంతకం చేసిన తరువాత వర్దిక్ట్-ఐపి న్యాయవాది అశోక్రామ్కుమార్మాట్లాడుతూ, వీఐటీ-ఏపి స్కూల్ ఆఫ్ లా ,వర్దిక్ట్-ఐపి పరస్పర సహకారంతో విద్యాపరిశోధనలను ప్రోత్సహించడానికి, రెండు సంస్థల మధ్య విద్యాసహకారాన్నిసులభతరం చేయడానికి ఈ అవగాహన ఒప్పందం (ఎంఓయు) ఉపయోగపడుతుందని తెలియచేసారు.

విద్యార్థుల సామర్థ్యంపెంపొందించడం, విద్యా సహకారకార్యకలాపాలు, మేధోసంపత్తి చట్టంపై ఆన్లైన్ప్రొఫెషనల్కోర్సులు నాయకత్వ అభివృద్ధి కార్యక్రమాలను అభివృద్ధిచేయడం ఈఒప్పందం యొక్కముఖ్యఉద్దేశ్యమనిఅన్నారు.

ఈ అవగాహన కార్యక్రమానికి వీఐటీ-ఏపి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. సిఎల్వి శివకుమార్డ్,న్ వీఐటీ-ఏపి స్కూల్ ఆఫ్ లా డా. బెనర్జీ చక్కా, విద్యార్థులు, అధ్యాపక సభ్యులు ,విశ్వవిద్యాలయ సిబ్బంది హాజరయ్యారు.




'వైజాగ్'-ది ఇండియన్ శాన్ఫ్రాన్సిస్కో! -వియత్నాం అంబాసిడర్ షాన్చౌ ఫామ్ ట్వీట్

## కృషి,పట్టుదలలు విజయానికి సోపానాలు-ఎస్ఆర్ఎం వీసీ ప్రొఫెసర్ వీఎస్ రావు



'అవర్ ఐ సంస్థను ప్రారంభించిన విద్యార్థులకు రూ.5 లక్షల నగదు పారితోషిక పత్రాన్ని అందజేస్తున్న వీసీ ఆచార్య వీఎస్ రావు

◆ ఇటీవల 'అవర్ ఐ' విద్యార్థులకు ప్రశంసలు, రూ.5 లక్షల నగదు పారితోషికం

**రాజధాని వార్తలు, అమరావతి:** కృషి, పట్టుదలతో కూడిన విద్యాభ్యాసం వల్ల త్వరిత గతిన విజయ సోపానాలు అధిరోహించడమే. కాకుండా ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైసాఛాన్సలర్ ఆచార్య వజ్జా సాంబశివరావు పేర్కొన్నారు. ఎస్ఆర్ఎం మొదటి బ్యాచ్ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు నూతన స్టార్టప్ 'అవర్ ఐ'ను ప్రారంభించి సహచర విద్యార్థులకు నిలబడటం ఆనందంగా ఉందన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ మొదటి బ్యాచ్ విద్యార్థులు సౌరవ్ సన్యాల్, మిరాన్ జునైదీ, సౌరభ్ ఘనేకర్లు ఎనిమిది నెలల కిందట బెంగళూరు కేంద్రంగా సర్వేలెన్స్ వీడియో రికార్డింగ్స్కు సంబంధించిన ఆటోమేటెడ్ వీడియో ఇంటిలిజెన్స్ సొల్యూషన్ పరిశ్రమను ప్రారంభించారు. యూనివర్సిటీ యాజమాన్యం బుధవారం ఉదయం వర్సిటీ ఆవరణలో విద్యార్థులను అభినందించింది.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య వీఎస్ రావు 'అవర్ ఐ' సంస్థను నెలకొల్పిన విద్యార్థులను అభినందించారు. వీడియో ఎనలిటిక్స్ కంపెనీ పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. విద్యార్థుల ఉజ్వల భవిత కోసం. యూనివర్సిటీలో అన్ని పరిశోధనా లేబొరేటరీలను నెలకొల్పామన్నారు. నిష్ణాతులైన ప్రొఫెసర్లు, సంపూర్ణ సహకారం అందించే యాజమాన్యం విద్యార్థుల ప్రయోజనాలను ఆశిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ప్రెసిడెన్సియల్ అవార్డ్స్ కింద 'అవర్ ఐ ' స్టార్టప్కు వీసీ పిఎస్ రావు రూ. 5 లక్షల నగదు పారితోషికాన్ని ప్రకటించారు.

**యూనివర్సిటీ ద్వారా ఎంతో నేర్చుకున్నాం...**

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ద్వారా ఎంతో నేర్చుకున్నామనీ, ప్రొఫెసర్లు తమ పట్ల చూపిన శ్రద్ధ, నేర్పిన పరిశోధనా రంగ పాఠాల వల్ల ఈ స్థాయికి ఎదిగామని విద్యార్థులు సౌరవ్, జునైది, ఘనేకర్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ యాజమాన్యానికి, ప్రొఫెసర్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ సెల్ అసిస్టెంట్ డైరెక్టర్ వివేకానందన్, సీఎస్ఈ విభాగం హెచోడీ ప్రొఫెసర్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

## Incredible Startup OurEye.ai

**Rajadhani Vartalu, Amaravati:** Maiden Batch of SRM AP Students Created Record with Incredible Startup **OurEye.ai** It is indeed the first-ever Indian Private University where the maiden batch of graduating students successfully launch a startup called OurEye.ai

Sourav Sanyal, Miran Junaidi, and Saurabh Ghanekar Computer Science students of SRM University, Andhra Pradesh, are the Co-Founders of OurEye.ai

OurEye.ai is all about creating a whole new world of remote auditing and monitoring with pre-existing CCTV-IP infrastructure. It is a Real-Time **video analytics platform** that enables enterprises to supercharge their business with video analytics. This transforms and solves numerous operational problems across a variety of sectors such as F&B, Hospitality, Workplace Safety, and Manufacturing. The virtual video auditing solution provides data on certain critical metrics on Hygiene / Safety & Quality.

OurEye.ai, since its inception, has analyzed more than 5000 hours of video feeds across enterprises in India and the US. **OurEye.ai has also successfully raised $120,000** from top venture capitalists and high-ranking angel investors. OurEye.ai has a variety of industry partners such as Microsoft for Startups, NASSCOM, and AWS for Startups. Poised for growth OurEye plans to scale up its current team and expand into new markets helping enterprises adopt path-breaking technology to reduce operational challenges and expenses.

**Miran says, "SRM-AP is a place that provides an exciting world of opportunities and an amazing learning experience.** This was something that truly helped me discover and define my future. The Semester Abroad Program to UC Berkeley on **Entrepreneurship** is something so unique, to me, a life-changing opportunity. **In fact, the idea of OurEye.ai was born when I lost my mobile in a park and waited for more than 10 days just to receive a reply on the camera footage.** Upon further research, we realized that enterprises around the world have over a billion cameras that are placed on walls solely recording data to hard drives and that data is used only for analyzing events after they happen. This put into motion the formation of a business idea of foraying into an **AI-based real-time virtual video auditing solution.** We've presented this project on a multitude of **global hackathons and have won many awards against the likes of MIT, Stanford, Carnegie Mellon and many more in the US".**"

The Next Tech Lab in SRM AP, is an amazing place to work round the clock as we've had access to the lab 24/7, 'You become who you are with' is the community approach and culture at NextTech Lab. Imagine what the world can be and must be. Adithya and Anshuman, returning from MIT founded the lab, taking inspiration from the MIT Media Lab a place they had spent time working and building projects. OurEye was developed at NextTech- we built the best projects, had fun exploring and innovating with technology every single day. NextTech Lab is the first-ever lab in India to be awarded the prestigious QS Award by the Wharton School of Business, University of Pennsylvania" said Sourav, The Co-Founders say " Now OurEye.ai, having launched with $ 120,000 from top venture capital firms and leading angel investors, is on its way to expand the business globally across sectors and is working on an aggressive growth plan to further raise $ 1 million and more down the line.

**President Dr P Sathyanarayan said " SRM-AP has a clear charter to advance and promote entrepreneurial and start-up ecosystem and culture to transform the state and the country.** It is gratifying to see that we were the first in the country to strike an alliance with UC Berkeley, SECT and Jacobs, for Design, Innovation and Entrepreneurship". "Our vision is that SRM AP should become the pride of Amaravati like what UC Berkeley and Stanford are for Silicon Valley. **With immense pleasure, I recognise and award Sourav, Miran and Saurabh, the Co-Founders of OurEye.ai, the start-up an award of ₹ 5 lakhs",** he added."Miran, Saurabh and Sourav, students of the maiden batch of SRM-AP, are not only setting an example to fellow students but will be quite involved with the University in establishing and creating an Entrepreneurial Ecosystem. **Such successes certainly reaffirm our commitment to entrepreneurship and the idea of promoting start-ups, which are so critical to define the character and future of the university, region and the nation" expressed Prof V S Rao, Vice-Chancellor of the University.**

## వీఐటీ-ఏపి-ఎంటూపుల్టెక్నాలజీస్ మధ్య అవగాహన ఒప్పందం



● **వీఐటీ-ఏపివిశ్వవిద్యాలయం-ఎంటూపుల్టెక్నాలజీస్ మధ్యమెమోరాండం ఆఫ్అండర్స్టాండింగ్ సంతకంకార్యక్రమం జులై 22, 2021 నవర్చ్యువల్విధానంలో జరిగింది.**

**రాజధాని వార్తలు, అమరావతి:** వీఐటీ-ఏపి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ఎస్. వి. కోటారెడ్డి ఈ అవగాహన ఒప్పందం పై సంతకం చేసిన అనంతరం మాట్లాడుతూ విఎల్ఎస్ఐ మరియు ఆర్ఎఫ్కమ్యూనికేషన్టెక్నాలజీలలోని విద్యార్థులకు నైపుణ్యం మరియు సామర్థ్యాలను అందించడంతోపాటు ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో వారి ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకు నేలా తీర్చిదిద్దటం,అదేవిధంగా వి యల్ యస్ ఐ ఆర్ యఫ్ టెక్నాలజీలను ఉపయోగించి విద్యార్థులు, అధ్యాపకసభ్యులకు పరిశోధనచేయడానికి, అనేక అధునాతన అనువర్తనాలను అభివృద్ధి చేయడానికి కూడా ఈ అవగాహనా ఒప్పందం అవకాశంకల్పిస్తుందని తెలియచేసారు. అంతేకాకుండా ఎంటూపుల్టెక్నాలజీస్, వీఐటీ-ఏపివిశ్వవిద్యాలయంలోని ఎంపిక చేసిన విద్యార్థులకు ఇంటర్న్షిప్మరియు ఉద్యోగావకాశాలను అందిస్తుందని అన్నారు.

మెహతా.ఎస్.డి. %ళి%డైరెక్టర్-సేల్స్%ఠి% ఎంటూపుల్టెక్నాలజీస్మాట్లాడుతూ ఈ సహకారంతో వీఐటీ-ఏపియూని-వర్సిటీ విద్యార్థులకు, అధ్యాపకులకు ఉచిత వెబ్నార్ / వర్క్షాప్, ఫ్యాకల్టీడెవలప్మెంట్ప్రోగ్రామ్ (ఎఫ్డిపి), స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలు (ఎస్టిటిపి), ట్రైనింగ్మఇంటర్న్షిప్ప్రోగ్రామ్మరియు కెరీర్బిల్డింగ్ప్రోగ్రామ్లను నిర్వహించ వచ్చని చెప్పారు. ఎంటూపుల్టెక్నాలజీ నిర్వహించే ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు తగ్గట్టు నైపుణ్యాలను పెంపొందించుకొని ఉపాధి అవకాశాలను మెరుగు పరుచుకోవచ్చని తెలియచేసారు.

ఈ అవగాహన కార్యక్రమానికి వీఐటీ-ఏపివిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సిఎల్వి శివ కుమార్ డీన్, స్కూల్ఆఫ్ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డాక్టర్. ఉమాకాంత్నంద, అసోసియేట్ప్రొఫెసర్ డాక్టర్ జయేంద్రకుమార్, అధ్యాపకులు, సిబ్బంది, ఎంటూపుల్టెక్నాలజీస్ బిజినెస్ మేనేజర్ డామోదరఎం హజరయ్యారు.

## TO END THE DOWRY HARRASMENT, KERALA GOVERNMENT AMENDS DOWRY RULES, APPOINTS OFFICERS IN ALL DISTRICTS TO CHECK




FACEBOOK.COM/RAJADHANIVARTALUDILY

Reachout to 2 Lakh readers via Rajadhani Vartalu
Call us - 94406 62699

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com